# 10th SOCIAL - భారత దేశం – భౌగోళిక స్వరూపాలు

- భారత దేశం భౌగోళికంగా ఉత్తరార్ధ గోళంలో ఉంది... $8^0$.4’ - $37^0$ 6’ ఉత్తర అక్షాంశాలు,
- భారత దేశానికి $82^0$ $30^0$ తూర్పు రేఖాంశాన్ని ప్రామాణిక రేఖాంశం అంటారు. ఇది మన దేశంలో అలహాబాద్ గుండా పోతోంది
- భారత దేశానికి ప్రామాణిక కాలానికి ఈ తూర్పు రేఖాంశాన్ని ఆధారంగా తీసుకుంటారు. ఇది గ్రీన్ విచ్ ప్రామాణిక కాలానికి 5.30 గంటల ముందు ఉంటుంది.
- గోండ్వానా భూమిలో భాగంగా భూగర్భ నిర్మాణాలు, శిలా శైథిల్యం, క్రమక్షయం, నిక్షేపణం లాంటి ప్రక్రియ వల్లే భారత దేశం భూభాగం, నేలలు ఏర్పడ్డాయి.
- భారత దేశం యొక్క ద్వీపకల్పం అనేది గోండ్వానా భూభాగంలోనిది.
- 20కోట్ల యేళ్ళ క్రితం గోండ్వానా భూభాగం ముక్కలుగా విడిపోయింది. భారత దేశ ద్వీప కల్ప ఫలకం ఈశాన్యదిశగా వచ్చి... చాలా పెద్దదైన యూరేసియా ఫలకం అంటే అంగారా భాగాన్ని ఢీకొట్టింది. దాంతో తీవ్ర ఒత్తిడి వల్ల లక్షల ఏళ్ళ క్రమంలో ముడతపడే ప్రక్రియ వల్ల పర్వతాలు ఏర్పడ్డాయి. అవే ఇప్పటి హిమాలయాలు
- ద్వీపకల్ప పీఠభూమిలో ఉత్తర అంచులు పగిలిపోవడం వల్ల ఓ పెద్ద లోయ ఏర్పడింది. ఈ లోయతో హిమాలయ నదులు, ద్వీపకల్ప నదులు మట్టి వేయడం వల్ల ఉత్తర మైదనాలు ఏర్పడ్డాయి
- భారత దేశాన్ని ఆరు భౌగోళిక స్వరూపాలుగా విభజించారు అవి:
    1. హిమాలయాలు
    2. గంగా –సింధు మైదానం
    3. ద్వీపకల్ప పీఠభూమి
    4. తీర ప్రాంత మైదానాలు
    5. ఎడారి ప్రాంతం
    6. దీవులు
- హిమాలయ పర్వతాలు ఒక చాపంల లాగా పడమర నుంచి తూర్పునకు 2 వే 400 కిలోమీటర్ల పొడవున విస్తరించి ఉన్నాయి
- హిమాలయాలు పశ్చిమ ప్రాంతంలో 500 కిలో మీటర్లు వెడల్పు ఉన్నాయి. మధ్య, తూర్పు ప్రాంతాల్లో 200 కిలోమీటర్ల వెడల్పుతో ఉంటాయి... పశ్చిమ ప్రాంతంలో వెడల్పు ఎక్కువ
- హిమాలయాల్లో 3 పర్వత శ్రేణులు ఉన్నాయి.
    1. హిమాద్రి
    2. నిమ్న హిమాలయాలు
    3. శివాలిక్ కొండల శ్రేణి

- హిమాద్రి శ్రేణి పర్వతాల సగటు ఎత్తు సముద్ర మట్టం నుంచి 6 వేల 100 మీటర్ల ఎత్తు ఉంటుంది.
- హిమాద్రికి ఉత్తరాన ఉన్న పర్వత శ్రేణిని ఉన్నత హిమాలయాలు లేదా హిమాద్రి అని పిలుస్తారు
- హిమాద్రికి దక్షిణాన ఉన్న పర్వత శ్రేణిని నిమ్న హిమాలయాలు అంటారు. ఇక్కడ ఒత్తిడికి గురైన రాళ్ళు ఉంటాయి.
- నిమ్న హిమాలయాల ఎత్తు 3700 మీటర్ల నుంచి 4500 మీటర్ల మధ్య ఉంటుంది.
- నిమ్న హిమాలయాల శ్రేణిలో పిర్ పంజాల్, మహా భారత పర్వత శ్రేణులు ఉంటాయి
- ఇంకా నిమ్న హిమాలయాల్లో ప్రముఖమైన ప్రదేశాలు ఏంటంటే...
    1. కశ్మీర్
    2. హిమాచల్ ప్రదేశ్ లోని కంగ్ర, కులు లోయలు
    3. సిమ్లా
    4. ముస్సోరి
    5. నైనిటాల్
    6. రాణి ఖేత్
- నిమ్న హిమాలయ శ్రేణి అనేది వేసవి విడిది ప్రాంతాలు, సతత హరిత అరణ్యాలకు ప్రఖ్యాతి గాంచినవి.
- హిమాలయాల్లో దక్షిణాన ఉన్న శ్రేణి శివాలిక్ శ్రేణి అంటారు. ఇది 10 నుంచి 50 కిలోమీటర్ల వెడల్పులో ఉంటుంది
- శివాలిక్ శ్రేణిలో పర్వతాల ఎత్తు 900 నుంచి 11 వందల మధ్య ఉంటుంది.
- శివాలిక్ శ్రేణిని జమ్ము ప్రాంతంలో జమ్ము కొండలు అంటారు.
- అరుణాచల్ ప్రదేశ్ లో మిష్మి కొండలు
- అస్సోంలో కచార్ కొండలు
- నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా డూన్ అంటారు ఈ డూన్ లకు మంచి ఉదాహరణలు : డెహ్రాడూన్, కోట్లిడూన్, పాట్లిడూన్ అంటారు
- హిమాలయాలకు తూర్పు వైన సరిహద్దుగా బ్రహ్మ పుత్ర లో ఉంది
- అరుణాచల్ ప్రదేశ్ లో దిహాంగ్ ( బ్రహ్మపుత్ర నది) లోయ ఉంది.
- భారత దేశానికి ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న హిమాలయాలు తూర్పు సరిహద్దుగా కూడా ఉన్నాయి. వీటినే పూర్వాంచల్ పర్వతాలు అంటారు.
- ఈ పూర్వాంచల్ పర్వతాలు అవక్షేప శిలలతో, ఇసుకతో ఏర్పడ్డాయి...
- పూర్వాంచల్ పర్వతాలను స్థానికంగా పాట్ కాయ్ కొండలు, నాగా కొండలు, మణిపురి కొండలు, ఖాసీ కొండలు, మిజో కొండలు అంటారు.
- హిమాలయాలు భారత దేశంలోని శీతోష్ణ పరిస్థితులను ప్రభావితం చేస్తున్నాయి. తీవ్ర చలికాలంలో మధ్యాసియా నుంచి వచ్చే చల్లటి గాలలను ఇవి అడ్డుకుంటున్నాయి

- వేసవిలో వర్షాలు, పశ్చిమ కనుమలు దాటిన తరువాత ప్రాంతంలో రుతుపవన తరహా శీతోష్ణ స్థితికి కూడా హిమాలయాలే కారణం
- మూడు హిమాలయ నదులు గంగా, సింధు, బ్రహ్మపుత్రలు... వాటి ఉపనదులు వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది
- దేశంలోని గంగా – సింధూ నదీ మైదానాన్ని మూడు భాగాలుగా విభజించారు
    1. పశ్చిమ భాగం
    2. మధ్య భాగం
    3. తూర్పు భాగం
- పశ్చిమ భాగం హిమాలయాల నుంచి ప్రవహించే సింధూ నది, దాని ఉపనదులైన జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ లతో ఏర్పడింది
- సింధూ నది పరివాహక ప్రాంతం ఎక్కువ భాగం పాకిస్థాన్ లో ఉంది. కొంత భాగం మాత్రమే మన దేశంలోని పంజాబ్, హర్యానా మైదానాల్లో ఉంది. ఇక్కడే అంతర్వేదులు ఎక్కువగా ఉన్నాయి. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని అంతర్వేది అంటారు
- మధ్య భాగం గంగా మైదానంగా ప్రఖ్యాతి పొందింది. అంటే ఇది ఘగ్గర్ నది నుంచి తీస్తా నది దాకా విస్తరించి ఉంది. గంగా మైదానం ఉత్తరప్రదేశ్, బిహార్ రాష్ట్రాల తో పాటు... కొంత భాగం హరియానా, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ లో విస్తరించింది
- ఈ గంగా, యమునా నదులతో పాటు వాటి ఉపనదులైన సోన్, కోసి లాంటివి ఉన్నాయి
- తూర్పు భాగం ప్రధానంగా అసోంలోని బ్రహ్మపుత్ర లోయలో ఉంది. ఇది బ్రహ్మ పుత్ర నది వల్లే ఏర్పడింది
- హిమాలయ నదులు కిందకి ప్రవహించే క్రమ[illegible] గులకరాళ్ళు లాంటివి శివాలిక పర్వతాల మొదట్లో 8 నుంచి 16 కిమీ సన్నటి మేఖలగా ఏర్పడ్డాయి. ఈ భూ స్వరూపాన్ని భాబర్ అంటారు.
- ఇక్కడ చిన్న నదులు, వాగులు కింద నుంచి ప్రవహించి... బయటకు వస్తాయి. వీటితో చిత్తడి నేలలు ఏర్పడ్డాయి... దీన్నే టెరాయి ప్రాంతం అంటారు.
- ఈ టెరాయి ప్రాంతంలోనే దట్టమైన అడవులు, వివిధ రకాల వన్యప్రాణులు ఉంటాయి.
- భారత దేశ విభజన టైమ్ లో వలస వచ్చిన వాళ్ళు ఈ టెరాయి ప్రాంతంలో అడవుల్ని నరికి... వ్యవసాయ భూములుగా మార్చారు. దాంతో ఈ టెరాయికి దక్షిణంగా మెత్తటి ఒండ్రు మట్టితో ప్రాంతాలు ఏర్పడ్డాయి.
- భారత దేశానికి మూడు వైపులా సముద్రాలు ఉన్నాయి... అందుకే దీన్ని ద్వీపకల్ప పీఠభూమి అంటారు. ఇక్కడ పురాతన స్ఫటికాకార, కఠినమైన అగ్ని శిలలు, రూపాంతర శిలలు అంటారు
- భారత దేశ పీఠభూమి తూర్పునకు వాలి ఉంది.
- భాతర దేశ పీఠభూమికి పడమర అంచుగా పడమటి కనుమలు, తూర్పున తూర్పు కనుమలు ఉన్నాయి. దక్షిణాన కన్యాకుమారి ఉంది
- భారత ద్వీపకల్ప పీఠభూమిని రెండు విభజించారు... మధ్య ఉన్నత భూముల్ని మాల్వా పీఠభూమి అని... ఆ తర్వాత దక్కన్ పీఠభూమి అని అంటారు

- గంగా మైదానానికి దక్షిణా, నర్మాదా నదికి ఉత్తరాన ఉన్న మధ్య ఉన్నత భూములు పశ్చిమం వైపు ఉండే మాల్వా పీఠభూమి, తర్పున ఛోటా నాగ్ పూర్ పీఠభూమి ముఖ్యమైనది
- చోటా నాగపూర్ పీఠభూమిలో ఖనిజా ఎక్కువగా ఉంటాయి...
- నర్మదా నది దక్షిణాన ఉన్న త్రిభుజాకార ప్రాంతాన్ని దక్కన్ పీఠభూమి అంటారు.
- సాత్పూరా పర్వతాలు దక్కన్ పీఠబూమికి ఉత్తర సరిహద్దుగా ఉన్నాయి
- మహదేవ్, కైమూర్, మెకాల్ శ్రేణిలో కొంత భాగం తూర్పు అంచుగా ఉన్నాయి
- దక్కన్ పీఠబూమికి పశ్చిమ కనుమలు పశ్చిమ సరిహద్దుగా... తూర్పు కనుమలు తూర్పు సరిహద్దుగా, నీలగిరి పర్వతాలు అనేవి దక్షిణ సరిహద్దుగా ఉన్నాయి
- తూర్పు కనుమల కంటే పడమటి కనుమల ఎత్తు ఎక్కువ. అందుకే దక్కన్ పీఠభూమి అనేది పడమటి నుంచి తర్పునకు వాలి ఉంది.
- పడమటి కనుమలు అవిచ్ఛిన్న శ్రేణులు... ఇవి 1600 కిలోమీటర్ల పొడవున ఉన్నాయి.
- గుడలూరు దగ్గర నీలగిరి పర్వతాలు పడమటి కనుమలను కలుస్తాయి... ఇక్కడ వీటి ఎత్తు 2000 మీటర్ల దకా ఉంటుంది.
- ఈ నీలగిరి పర్వతాల్లోనే ప్రఖ్యాతి కలిగిన వేసవి విడిది ఉదక మండలం ఉంది... దీన్నే ఊటీ అంటారు.
- ఈ నీలగిరి పర్వతాల్లో ఎత్తయిన శిఖరం దొడబెట్ట ... ఇది 2 వేల 637 మీటర్ల ఎత్తు ఉంది.
- తమిళనాడులోని అనైముడి, పళని కొండలతో పాటు కేరళలోని కార్డమం కొండలు కూడా పడమటి కనుమల్లోనేవి.
- దక్షిణ భారత్ లో అన్నామలై కొండల్లో 2[illegible] మీటర్ల ఎత్తున్న అనైముడి ... ఎత్తయిన శిఖరంగా చెబుతారు.
- ఉత్తరాన మహానది లోయ నుంచి దక్షిణాన [illegible] నీలగిరి పర్వతాల దాకా తూర్పు కనుమలు విస్తరించి ఉన్నాయి.
- పశ్చిమ కనుమల్లో పుట్టిన గోదావరి, కృష్ణా లాంటి నదులు... పీఠభూమి గుండా ప్రవహిస్తూ బంగాళాఖాతంలో కలుస్తాయి...
- తూర్పు కనుమల సగటు ఎత్తు 900 మీటర్లకు మించి ఉండదు...
- తూర్పు కనుమల్లోనే ఎత్తయిన పర్వతం అరోమ కొండ అనేది... తెలంగాణలోని చింతపల్లి దగ్గర ఉంది... దీని ఎత్తు 1680 మీటర్లు.
- ఇక నల్లమల, వెలికొండ, పాలకొండ, శేషాచలం లాంటి కొండలన్నీ కూడా తూర్పు కనుమల్లోనేవే...
- ఈ ద్వీప కల్ప పీఠభూముల్లో అగ్ని పర్వత ప్రక్రియల వల్ల ఏర్పడిన నల్లరేగడి నేలలు ఏర్పడ్డాయి.
- ఆరావళి పర్వతాల వర్షచ్ఛాయ ప్రాంతంలోనే థార్ ఎడారి ఉంది... అందువల్ల ఇక్కడ వర్షపాతం తక్కువ... ఏడాదిలో 100 నుంచి 1500 మిల్లీ మీటర్ల మధ్య మాత్రమే వర్షపాతం ఉంటుంది...
- రాజస్థాన్ లోని అధిక భాగం ఈ ఎడారిలోనే విస్తరించి ఉంది. ఈ ప్రాంతంలో ఉన్న ఒకే ఒక్క నది... లూని. కాలువలోని నీరు సముద్రాన్ని చేరకుండా సరస్సుల్లోనికే... అంటే అంతస్థలీయ ప్రవాహంతో ఇవి ప్రవహిస్తాయి.

- దేశంలోనే అత్యంత పొడైవనటువంటి కాలువ... ఇందిరా గాంధీ కాలువ... దాదాపు 650 మీటర్లు ఉంటుంది... ఈ థార్ ఎడారికి ఈ కాలువే నీళ్ళు అందిస్తోంది... దాంతో ఎడారి ప్రాంతంలో కూడా కొన్ని హెక్టార్ల భూమిని సాగులోకి తెచ్చారు
- పడమటి తీర మైదానం రాణా ఆఫ్ కచ్ దగ్గర మొదలై కన్యాకుమారి దాకా ఉంటుంది. తూర్పు తీర మైదానం కంటే పడమటి తీర మైదానం వెడల్పు తక్కువగా ఉంటుంది.
- పడమటి తీరమైదానాన్ని 3 భాగులగా విభజిస్తారు
    1. కొంకణ్ తీర ప్రాంతం: ఇది ఉత్తర భాగం – మహారాష్ట్ర, గోవాల్లో విస్తరించింది
    2. కెనరా తీర ప్రాంతం – ఇది మధ్య భాగం. కర్నాటక తీరం
    3. మలబార్ తీర ప్రాంతం – ఇది దక్షిణ భాగం... ఇదంగా కేరళ రాష్ట్రంలో ఉంది.
- బంగాళా ఖాత (తూర్పు ) తీర ప్రాంత మైదానాలు వెడల్పుగా ఉండి అధిక ఉపరితలాన్ని కలిగి ఉంటాయి. ఒడిశాలోని మహానది నుంచి మొదలై తమిళనాడులోని కావేరీ డెల్టా దాకా విస్తరించి ఉంది
- మహానది, గోదావరి, కృష్ణా, కావేరీ నదులతో ఏర్పడినటువంటి ఈ తూర్పు తీర మైదానం చాలా సారవంతమైనది. అందుకే పంటలు ఎక్కువగా పండుతాయి
- ఈ తూర్పు తీర ప్రాంత మైదానాలకు స్థానికంగా కొన్ని పేర్లు ఉన్నాయి...
    1. ఉత్కళ్ తీరం (ఒడిశా )
    2. సర్కార్ తీరం (ఆంధ్రప్రదేశ్ )
    3. కోరమండల్ తీరం ( తమిళనాడు )
- ఒడిశాలోని చిల్కా సరస్సు, ఏపీలోని కొల్లేరు, పులికాట్ సరస్సులు తీర ప్రాంత మైదానంలోని ముఖ్యమైన భౌగోళిక అంశాలుగా చెబుతారు
- మన దేశంలో రెండు ద్వీప సమూహాలు ఉన్నాయి. బంగాళా ఖాతంలోని అండమాన్, నికోబార్ దీవులు...అరేబియా సముద్రమంలోని లక్ష ద్వీప దీవులు. మయన్మార్ కొండలు అర్కన్ యోమా నుంచి మొదలై సముద్రంలో మునిగిన పర్వతాల్లో సముద్రం నుంచి పైకి వచ్చిన శిఖర ప్రాంతాలే అండమాన్, నికోబార్ దీవులుగా ఏర్పడ్డాయి.
- ఈ దీవుల్లో నార్కొండొ, బారెన్ దీవులు అనేవి అగ్నిపర్వతాల వల్ల ఏర్పడ్డాయి
- భారత దేశానికి చెందిన దక్షిణాది అంచు నికోబార్ దీవిలోని ఇందిరా పాయింట్ దగ్గర ఉంది... అయితే 2004లో సంభవించిన సునామీలో ఇది మునిగింది.
- లక్ష ద్వీప దీవులు ప్రవాళ భిత్తికలు... అంటే కోరల్ నుంచి ఏర్పడ్డాయి... వీటి మొత్తం భౌగోళిక విస్తీర్ణం 32 చదరపు కిలోమీటర్లు
- భారత దేశం ఉత్తర దక్షిణాలు దాదాపుగా 3214 కిలోమీటర్లు. తూర్పు, పడమరలుగా చూస్తే... 2933 కిమీల వెడల్పున వ్యాపించి ఉన్నాయి.

కాంపిటేటివ్ ఎగ్జామ్స్ దృష్ట్యా మనం ఈ లెసన్ లో గుర్తు పెట్టుకోవాల్సిన అంశాలు ఏంటి ... అంటే

1) భారత దేశం యొక్క భూ స్వరూపం
2) శీతోష్ణ పరిస్థితులు
3) హిమాలయ పర్వతాలు
4) తీర ప్రాంతాలు
5) ఎడారి ప్రాంతాలు
6) ఎత్తయిన కొండలు
7) దీవులు
8) గంగా సింధూ మైదానం
9) తీరప్రాంత మైదానాలు
10) దక్కన్ పీఠభూమి

ఈ పది అంశాలపై తప్పనిసరిగా పట్టు సంపాదించాలి... మీరు టెక్స్ట్ బుక్ పక్కన పెట్టుకొని... చదవడం ప్రారంభించండి... ఈ అంశాలను చూసుకుంటూ... ఒకటికి రెండు సార్లు చదవండి... మాక్ టెస్టులు రాయండి... ప్రాక్టీస్ టెస్టులు అటెంప్ట్ చేయండి...

టెన్త్ సోషల్ మొదటి పాఠం భౌగోళిక స్వరూపాలు ముగించే ముందు ... మనం ఈ పాఠంలో ఉన్నటువంటి కొన్ని ముఖ్యమైన ప్రశ్నలను చూద్దాం...

1) భారత దేశ ప్రామాణిక కాలమాన రేఖ ఏది
   జ: $82^{0}$ 30' తూర్పు రేఖాంశం
2) హిమాలయల పొడవు ఎన్ని కిలోమీటర్లు
   జ: 2400 కిలోమీటర్లు
3) పిర్ పంజాల్, మహాభారత శ్రేణులు ఈ హిమాలయాల్లో భాగంగా ఉన్నాయి
   జ: హిమాచల్
4) హిమాలయాలకు తూర్పు వైపున సరిహద్దుగా ఈ లోయ ఉంది
   జ: బ్రహ్మపుత్ర లోయ
5) శివాలిక్ శ్రేణిని అస్సోంలో స్థానికంగా ఏమని పిలుస్తారు
   జ: కచార్
6) ద్వీపకల్ప పీఠభూమి ఈ వైపునకు కొద్దిగా వాలి ఉంది
   జ: తూర్పు వైపునకు
7) నీలగిరి పర్వతు పడమటి కనుమలను ఇక్కడ కలుస్తాయి
   జ: గుడలూరు
8) థార్ ఎడారి ఈ పర్వతాల వర్షచ్ఛాయ ప్రాంతంలో ఉంది

జ: ఆరావళి

9) మలబార్ తీరం ప్రధానంగా ఏ రాష్ట్రంలో విస్తరించి ఉంది

జ: కేరళ

10) భారత దేశ దక్షిణ అంచు ఇందిరాపాయింట్ ఏ దీవుల్లో ఉంది

జ: నికోబార్ దీవులు

SUBSCRIBE :
TELANGANA EXAMS YOUTUBE CHANNEL
MASTERS TV

Tq.u.